ఇంజినీర్లతో సమీక్షిస్తున్న మేయర్ సుధారాణి, కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

పక్కా ప్రణాళికలు తయారు చేయాలి

- ధర్మసాగర్ చెరువును నిరంతరం పర్యవేక్షించాలి
- సమస్య ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలి
- సమీక్షలో మేయర్ సుధారాణి

వరంగల్, మార్చి 7: వేసవిలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో తాగునీటి ఎద్దడి నివారణకు పక్కా ప్రణాళికలు తయారు చేయాలని మేయర్ గుండు సుధారాణి ఇంజినీర్లను ఆదేశించారు. వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆమె కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి సమీక్షించారు. వేసవి దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఇంజినీర్లకు మేయర్ సూచించారు. నగరంలోని సుమారు 10 లక్షల జనాభాకు సరిపడా తాగునీటి నిల్వలు ధర్మసాగర్ చెరువులో ఉన్నట్లు చెప్పారు. నీటి నిల్వలను ప్రణాళికాబద్ధంగా వినియోగించాలన్నారు. ఇంజినీర్లు ధర్మసాగర్ చెరువులోని నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు కావాల్సిన నిర్వహణ కోసం టెండర్లు పిలవాలన్నారు. దేశాయిపేట, కేయూసీ, వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్లలోని యంత్రాల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. నగరంలోని ప్రతి ఇంటికీ తాగునీరు సరఫరా చేయాలన్నారు. సమస్య ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలన్నారు. పాడైన బోర్లకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, జనావాస కేంద్రాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు మహేందర్, రవి కుమార్, సంతోష్‌బాబు, మాధవీలత, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల కబ్జాపై విచారణ

ఆర్డీవోకు విన్నవిస్తున్న గ్రామస్తులు

నెక్కొండ, మార్చి 7: మండలకేంద్రంలో ప్రభుత్వ భూముల కబ్జాపై నర్సంపేట ఆర్డీవో ఉమారాణి విచారణకు ఆదేశించారు. నెక్కొండలోని సర్వే నంబర్ 436 లో భూములు కబ్జాకు గురయ్యాయని, ఓ వ్యక్తి ఎకరం భూమిని ఆక్రమించాడని, అలాగే, అప్పల్‌రావుపేట రోడ్‌లోని అరెకరం ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని కలెక్టర్, ఆర్డీవోకు ఈదునూరి వెంకన్నతో పాటు మరికొందరు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీవో ఆయా స్థలాలను పరిశీలించారు. మ్యాపింగ్ చేసి నివేదిక అందించాలని తహసీల్దార్ రాజ్‌కుమార్, సర్వేయర్లను ఆమె ఆదేశించారు. సర్వే నంబర్ 438లో ఓ రైతు ఆర్‌వోబీకి ఎకరం స్థలాన్ని విక్రయించి, ప్రభుత్వం నుంచి పరిహారం పొందాడని, అయినా ఆ వ్యక్తి పేరుపై భూమి కొనసాగుతున్నదని, రైతు భరోసాతోపాటు రుణాలు సైతం తీసుకుంటున్నాడని ఫిర్యాదు చేశారు. తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు.

అదే వ్యక్తి సర్వే నంబర్ 436లో ఎకరం భూమి ఆక్రమించాడని ఆర్డీవో ఉమారాణికి విన్నవించారు. 436 సర్వే నంబర్‌లో గతంలో తమకు పట్టాలిచ్చారని, విచారణ జరిపి స్థలాలు అప్పగించాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడుతామని ఆర్డీవో హామీ ఇచ్చారు.

నేడు కోటలో ఉచిత ప్రవేశం

ఖిలావరంగల్, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కోటలో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు ఖిలావరంగల్ ఏఎస్ఐ కోఆర్డినేటర్ కొత్తపల్లి శ్రీకాంత్ తెలిపారు. కేంద్ర పురావస్తు శాఖ పరిధిలోని చారిత్రక, వారసత్వ కట్టడాలను వీక్షించొచ్చని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★ వరంగల్‌లో ఇంట్లో ఉండి పనిచేయుటకు భార్య, భర్తలు కావలెను. జీతం ఇద్దరికి కలిపి 18,000/- + ఉచిత రూమ్, ఉచిత కరెంట్ సంప్రదించండి. సెల్: 9849910111.
NTW-17524

WANTED
★OT-TECHNICIANS (Exp.), PHARMACY (Exp.), LAB-TECHNICIANS (Exp.), DHOBI Worker & Computer Operators. Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm.
NTW-488

WANTED TEACHERS
★WANTED TEACHERS For High School Section with B. Ed., & For Primary Section with Graduation. Send your Resume Whatsapp:9949033066/9989429744.
NTW-482

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

CHANGE OF NAME
I, HAFSA KULSUM R/o. H.No.30-2-968, Nehrunagar, Madikonda Village, Kazipet Mandal, Hanumakonda Dist., 506 142, My name Changed from GAJAWELLI SHIRISHA to HAFSA KULSUM for all purposes.

పేరు మార్పు
నా పేరు లిక్కి నాగరాజు, గ్రామం గాంధీనగర్, ఇంటి నెంబర్ 7-179/2, మండలం గోవిందరావుపేట, ములుగు జిల్లా వాసిని. పిన్ కోడ్ : 506347. నా కుమార్తె పేరు ఇంతక ముందు లిక్కి వైష్ణవి అని ఉన్నది. ఈ పేరును లిక్కి ఆశ్రీతగా మార్చబడినది. కుమార్తె వయసు 10 సంవత్సరాలు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- రాణీ రుద్రమదేవిని ఆదర్శంగా తీసుకోవాలి
- కలెక్టర్ సత్యశారద
- ముందస్తుగా మహిళా దినోత్సవం

ఖిలావరంగల్: అదనపు కలెక్టర్‌ను సత్కరిస్తున్న కలెక్టర్, టీఎన్జీవోస్ ప్రతినిధులు

ఖిలావరంగల్, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో రాణించి, సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. కలెక్టరేట్‌లో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు రాణీ రుద్రమదేవిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. జిల్లాలో కలెక్టర్‌తో సహా 90 శాతం అధికారులు, ఉద్యోగులు మహిళలు కావడం గర్వకారణమన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణిని సత్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, అసోసియేట్ అధ్యక్షుడు హేమానాయక్, సిటీ అధ్యక్షుడు రాజేశ్, జిల్లా మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళలు

హనుమకొండ/కరీమాబాద్: ప్రస్తుతం మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలా గీతాంబ అన్నారు. కలెక్టరేట్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిని సత్కరించారు. మామునూరు పీటీసీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పూజ మహిళలను సత్కరించారు. అలాగే, విద్యానగర్ కాలనీలో సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. మామునూరులోని కేవీకేలో వేడుకలు నిర్వహించారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

వరంగల్/వరంగల్‌చౌరస్తా/సంగెం/రాయపర్తి: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి మన్సూర్ అనీబాను కమిషనర్, బ్యాంక్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సం ఘం కార్యదర్శి రత్నమాల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ప్రతినిధులు వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతినిధులు వాణి, స్వప్న, ఫరీదా, మంజుల, కీర్తి, చైతన్య పాల్గొన్నారు. అలాగే, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం పని చేస్తున్న స్థానిక వ్యవస్థల సమన్వయ కార్యక్రమాన్ని సంగెం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. రాయపర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఊకల్ పల్లె దవాఖాన వైద్యురాలు జెట్లింగ్ ఐశ్వర్య సారథ్యంలో మహిళా ఆరోగ్య కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. డీపీహెచ్‌వో జ్ఞానసుందరి, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, కమలాగ్రేస్, భాగ్యలక్ష్మి, స్వర్ణకుమారి, మధ్యాస్‌రెడ్డి, ఉమ పాల్గొన్నారు.

రాజును పరామర్శిస్తున్న నన్నపునేని నరేందర్

బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

కరీమాబాద్, మార్చి 7: అనారోగ్యంతో ఫాదర్ కొలంబో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ 40వ డివిజన్ కార్యకర్త గుడిమెల్ల రాజును శుక్రవారం తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కొంతం మోహన్, బజ్జూరి వాసు ఉన్నారు.

కరీమాబాద్‌లో కల్తీ, కాలం చెల్లిన కూల్‌డ్రింక్స్ స్వాధీనం

కరీమాబాద్, మార్చి 7: కరీమాబాద్‌లోని షాపుల్లో శుక్రవారం టాస్క్ ఫోర్స్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్తీ, కాలం చెల్లిన కూల్‌డ్రింక్స్‌ను గుర్తించిన అధికారులు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. రూ. 77,935 విలువైన 21 రకాల ఉత్పత్తులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. యజమానిపై కేసు నమోదు చేసి మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించారు.

ఎంజీఎం ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

వరంగల్‌చౌరస్తా, మార్చి 7: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం ఉదయం ఎంజీఎం హాస్పిటల్ 2వ ప్రధాన గేట్ పక్కన మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృదేహానికి పంచనామా నిర్వహించి, ఎంజీఎం మార్చురీలో భద్రపర్చినట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు నాయకులపై వేటు

గీసుగొండ, మార్చి 7: కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతున్న మండల నాయకులు వీరగోని రాజ్‌కుమార్, అల్లం మల్లిరెడ్డిని సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ఎలుకుర్తిలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీరు గ్రూప్ రాజకీయలు చేస్తుండడంతో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు చాడ కొమురారెడ్డి, భీమగాని సొజన్య పాల్గొన్నారు.

12 లీటర్ల సారా ధ్వంసం

నెక్కొండ, మార్చి 7: మండలంలోని మహబూబ్‌నాయక్ తండాలో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 12 లీటర్ల సారా, 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి తెలిపారు. బానోత్ బోధపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఖానాపురం, మార్చి 7: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జీఈసీవో ఫ్లోరెన్స్ అన్నారు. శుక్రవారం అశోక్‌నగర్ కేజీబీవీని ఆమె తనిఖీ చేశారు. రికార్డులు, వంటగదిని పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ఆమె వెంట ఎస్‌వో మేనక, సీఆర్టీలు ఉన్నారు.

రైల్వే ప్రయాణికుడి మృతి

ఖిలావరంగల్, మార్చి 7: రైలులో నుంచి కిందపడి ప్రయాణికుడు మృతి చెందిన ఘటన శుక్రవారం కేసముద్రం, ఇంటికన్నె రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ జీ సుదర్శన్ కథనం ప్రకారం.. తమిళనాడు రాష్ట్రానికి చెందిన అన్ను కరసన్(33) రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు కిందపడి చనిపోయాడు. మృతుడి వద్దల లభించిన డైరీ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు.

15న సాహిత్య, సంగీత సమ్మేళనం

పోచమ్మమైదాన్, మార్చి 7: తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సమాఖ్య, ఏకశిల కరోకే క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 15న హనుమకొండ పద్మాక్షిగుడి దారిలోని డాక్టర్ జగదీశ్‌బాబు కళానిలయంలో సాహిత్య-సంగీత సమ్మేళనం నిర్వహించనున్నట్లు కవి సిరాజోద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, మహిళా దినోత్సవం సందర్భంగా 14న సాయంత్రం కవయిత్రులు దూపాటి జ్యోతి, పూల ప్రమీలను సత్కరిస్తామని పేర్కొన్నారు.

నిబంధనలు అతిక్రమించిన డీజేలు సీజ్

వరంగల్‌చౌరస్తా, మార్చి 7: నిబంధనలు అతిక్రమించిన డీజేలను మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. గురువారం రాత్రి వేణురావు కాలనీలో భారీగా శబ్దాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన డీజే నిర్వాహకుడు ఎంబాడి రాహుల్‌పై మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి, డీజేను సీజ్ చేశారు. ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు డీజేలను సీజ్ చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. నిబంధనలు పాటించాలని మట్టెవాడ సీఐ గోపి, ఇంతేజార్‌గంజ్ సీఐ షుకుర్ తెలిపారు.

దేశాయిపేటలో ఆశ వర్కర్ల నిరసన

పోచమ్మమైదాన్, మార్చి 7: జగిత్యాల జిల్లాలో దళిత ఆశ కార్యకర్తపై లైంగిక దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ దేశాయిపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద శనివారం నిరసన తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మాధవి, జిల్లా కార్యదర్శి ఎం రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో ముదిగొండ మాధవి, దయనం ప్రమీల, పూలమ్మ, శోభ, గీత, సంధ్య, స్వర్ణలత, మంజుల పాల్గొన్నారు.

మహిళల రక్షణ, భద్రత కోసం సఖీ సెంటర్లు

పోచమ్మమైదాన్, మార్చి 7: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, బాలికల రక్షణ, భద్రత కోసం సఖీ సెంటర్లు నిర్వహిస్తున్నాయని వరంగల్ సఖీ సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి అన్నారు. కొత్తవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం సఖీ సేవలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

జనపనార ఉత్పత్తుల వినియోగం పెంచాలి

కలెక్టర్ సత్యశారద

జనపనార ఉత్పత్తులను పరిశీలిస్తున్న సత్యశారద

వరంగల్‌చౌరస్తా, మార్చి 7: ప్రపంచాన్ని కాలుష్య కోరల్లో నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ జనపనారతో తయారు చేసిన ఉత్పత్తులు వినియోగించాలని కలెక్టర్ సత్యశారద కోరారు. శుక్రవారం వరంగల్ స్టేషన్‌రోడ్డులో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారంతో జ్యూట్ కమిటీ ఆధ్వర్యంలో జ్యూట్ మార్క్ ఇండియా స్కీంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యూట్ బ్యాగుల స్టాళ్లను పరిశీలించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ వస్తువులను వినియోగిస్తే మానవ మనుగడకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎంతో మందికి ఉపాధి సైతం లభిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా జ్యూట్ కమిటీ సుమారు 2 వేలకు పైగా కేంద్రాల్లో ఉత్పత్తుల తయారీ, అమ్మకాలపై శిక్షణ ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో తయారు చేసిన ఉత్పత్తులను దేశ విదేశాలకు సైతం ఎగుమతి చేసుకునే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో నేషనల్ జ్యూట్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ బిశ్వనాథ్ భన్సాలీ, డీఆర్డీవో కౌసల్యా దేవి, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

చంద్రును పరామర్శిస్తున్న పెద్ది

ఖానాపురం/దుగ్గొండి, మార్చి 7: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన హోంగార్డు చంద్రు ఇటీవల అనారోగ్యానికి గురికాగా, శుక్రవారం బాధితుడిని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా కొత్తూరు, భద్రుతండా, ధర్మారావుపేటలో పలు వివాహ వేడుకలకు పెద్ది హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్ గౌడ్, రామస్వామీనాయక్, బంధారపు శ్రీను, బూస అశోక్, బాలూనాయక్ పాల్గొన్నారు. అలాగే, దుగ్గొండి మండలంలోని అడవి రంగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు భూంపెల్లి రజినీకర్‌రెడ్డి నానమ్మ యశోద మరణించింది. విషయం తెలుసుకున్న పెద్ది గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట క్లస్టర్ ఇన్‌చార్జి కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ సింగతి కార్తీక్, మాజీ ఎంపీటీసీ సింగతి రాజన్న, నాయకులు బానోత్ రవీందర్, కాలే రవి ఉన్నారు.

అభ్యుదయ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి

మాట్లాడుతున్న రియాజ్

పోచమ్మమైదాన్, మార్చి 7: అభ్యుదయ సాహిత్యాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ అన్నారు. అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రభుత్వ బీఈడీ కళాశాలలో శుక్రవారం అరసం సహాధ్యక్షుడు చందనాల సుమిత్ర అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సైన్స్ విజ్ఞానాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకున్నప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని అభిప్రాయపడ్డారు. రచయిత్రి నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ మాతృత్వ భావన చాటున అనేక మానసిక, శారీరక సంఘర్షణలు, హింసలు, సామాజిక సవాళ్లను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గజల్ గాయని అరుణ కీర్తి పతాకరెడ్డి గానం అందరినీ అలరించింది. కార్యక్రమంలో అరసం రాష్ట్ర అధ్యక్షుడు పల్లేరు వీరస్వామి, యోధ పుస్తక సంపాదకులు బండారు విజయ, పల్లె శీనయ్య, బూర విద్యాసాగర్, రవ్వ విజయలక్ష్మి, శ్రీరంగస్వామి, పొట్లపల్లి శ్రీనివాసరావు, సిద్దోజు రామబ్రహ్మం, బ్రాహ్మచారి, కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ హై, డాక్టర్ మండ సదాలక్ష్మి, వెంగల్ రెడ్డి, రాజ్ మహ్మద్, ఓం బ్రహ్మం, నయీం పాషా, గోపాల్‌రెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

9న మహాసభను విజయవంతం చేయాలి

పోచమ్మమైదాన్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

పోచమ్మమైదాన్/కాశీబుగ్గ, మార్చి 7: హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 9న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న అఖిల భారత పద్మశాలి సంఘం 17వ మహాసభ, తెలంగాణ ప్రాంత 8వ మహాసభను విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆడెపు రవీందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పోచమ్మమైదాన్‌లో శుక్రవారం మహాసభ ప్రచార వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ముల్క సురేశ్, గంజి సాంబయ్య, వేముల నాగరాజు, మంత్రి కమలాకర్, దొంతుల రాజేశ్ పాల్గొన్నారు. అలాగే, మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణ గౌరవ అధ్యక్షుడు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో కాశీబుగ్గలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఫస్టియర్ ఇంగ్లిష్ పరీక్షకు 245 మంది గైర్హాజరు

గిర్మాజీపేట, మార్చి 7: ఇంటర్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన ఫస్టియర్ ఇంగ్లిష్ పరీక్షకు 245 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో శ్రీధర్‌సుమన్ తెలిపారు. జనరల్, ఒకేషనల్ విభాగంలో మొత్తం 6037 మంది విద్యార్థులకు 5792 మంది పరీక్ష రాసినట్లు చెప్పారు. జిల్లాలోని పలు కళాశాలలను డెక్ సభ్యులు కాక మాధవరావు, విజయనిర్మల పర్యవేక్షించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఐఈవో వెల్లడించారు.

యూరియా అందుబాటులో ఉండాలి

గీసుగొండ, మార్చి 7: రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని డీఏవో అనురాధ సూచించారు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలోని సొసైటీ గోదాములను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. వ్యవసాయ అధికారులు ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. ఎఫ్‌సీవో మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. కార్యక్రమంలో డీఎం రజనీకాంత్‌రెడ్డి, ఏవో హరిప్రసాద్, గోదాం ఇన్‌చార్జి హమ్మాద్ పాల్గొన్నారు.

గోదామును తనిఖీ చేస్తున్న డీఏవో

ఎనుమాముల మార్కెట్‌లో ఆందోళన

మిర్చి యార్డులో గంటపాటు నిలిచిన కాంటాలు

కాశీబుగ్గ, మార్చి 7: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మిర్చి యార్డులో పారిశుధ్య పనుల నిర్వహణ అసంతృప్తిగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ చాంబర్ ప్రతినిధులతోపాటు అడ్డి, ఖరీదు వ్యాపారులు, గుమస్తాలు, దడువాయిలు, హమాలీలు శుక్రవారం ఆందోళన చేశారు. చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డితోపాటు అడ్డి, ఖరీదు వ్యాపారులు, కార్మికులు కార్యదర్శి జి.రెడ్యానులదీశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతోపాటు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, అడిషనల్ డైరెక్టర్, జేడీఎం, డీడీఎంల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గంటపాటు కాంటాల నిర్వహణ నిలిచిపోయాయి. సోమవారం నుంచి మిర్చియార్డులో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మార్కెట్ కార్యదర్శి హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న హనుమకొండ కలెక్టర్ ప్